PRGI Reg No. TGTEL/25/A0555

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :153 | పేజీలు : 8 | వెల రూ.5 | శుక్రవారం. 19.06.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్

Published From Rangareddy

Circulated by All Districts of Telangana and Andhra Pradesh

WANTED

ప్రభాత సూర్యుడు

www.prabhathasuryudu.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

prabhathasuryudueditor@gmail.com

https://youtube.com/@PrabhathaSuryuduNews

70326 93467

WANTED REPORTERS

# రేవంత్ కేబినెట్.. స్మార్ట్!

రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలను ఇక నుంచి 'ఈక్యాబినెట్' విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణ డిజిటల్ కేబినెట్ నిర్వహణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ కేబినెట్ అమలు తీరును పరిశీలించారు. ఈ క్యాబినెట్ విధానంతో మంత్రివర్గ ఎజెండాలు, నోట్‌లు, నిర్ణయాలు, ఫైళ్లు పూర్తిగా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటాయి. వాటిని సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ట్యాబ్, కంప్యూటర్ ద్వారా చూసుకునేందుకు అవకాశం ఉంటుంది. అదే సమయంలో క్యాబినెట్ నిర్ణయాలు, ఎజెండాలను ఎక్కడి నుంచైనా, ఏ సమయంలోనైనా చూసుకోవచ్చు. ఇందుకోసం మంత్రివర్గ సభ్యులకు ప్రత్యేక పాస్‌వర్డ్, లాగిన్ ఐడీని అందిస్తారు. దీంతో పత్రాల భద్రత, గోప్యత మరింత పెరుగుతుంది. 'ఈక్యాబినెట్' విధానం కోసం ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వినియోగించనుంది. ఈ సాఫ్ట్‌వేర్ కోసం దాదాపు రూ.2కోట్ల వరకు ఖర్చవుతుందని రాష్ట్ర ఐటీ శాఖ అంచనావేసింది. ఇందులో భాగంగానే ఎన్ఐసీకి మొదటి విడతగా రూ.20లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చారు.

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు



- తెలంగాణలో ఈ- కేబినేట్ విధానం
- ఆన్‌లైన్‌లోనే రేవంత్ మంత్రివర్గం భేటీ
- మంత్రులందరికీ ట్యాబ్స్ అందజేత
- భద్రత, గోప్యత పెరుగుతుందని అభిప్రాయం
- సాఫ్ట్‌వేర్ కోసం ₹రెండు కోట్లు వెచ్చించనున్న ప్రభుత్వం
- వ్యవసాయ రంగంపై అనధికార కేబినేట్‌లో సీఎం రేవంత్ సమీక్ష

## వ్యవసాయరంగంపై సమీక్ష

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో సమావేశమయ్యారు. కేబినెట్ సమావేశమే నిర్వహించాలని తొలుత భావించినా అధికారులు లేకుండా అనధికారికంగా సీఎం, మంత్రులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయరంగంలో చేపట్టాల్సిన చర్యలతో పాటు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో చర్చిస్తున్నారు.. ధాన్యం కొనుగోళ్లు హైదరాబాద్ మెట్రో రైలు, వీబీజీ రామ్‌జీ పథకం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వ్యూహాలపై సీఎం మంత్రులు సమాలోచనలు జరుపుతున్నారు... తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తుపై చర్చించేందుకు మహారాష్ట్ర సీఎం నుంచి స్పందన రానందున ఎలాముందుకెళ్లాలో సమావేశంలో చర్చించారు. త్వరలో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ వల్ల అర్హులైన వారి ఓట్లు తొలగిపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అంశాలపై సవివరంగా మంత్రుల అభిప్రాయాలను రేవంత్ తెలుసుకున్నారు..





# జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్..

## ఆర్టీసీ ఉద్యోగులకు పొన్నం ప్రభాకర్ శుభవార్త



హైదరాబాద్, జూన్ 18 ప్రభాత సూర్యుడు తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మీ పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్‌ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కేబినెట్‌లో కీలక నిర్ణయాలు..

## వెల్లడించిన మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, జూన్18 ప్రభాత సూర్యుడు వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు మంత్రి ఉత్తమ్. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆర్ఎఫ్‌సీ నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇక వీబీ- జీ ఆర్ఏఎం జీపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు సీతక్క, తుమ్మల, ఉత్తమ్ ఉంటారు. దీనిపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం తర్వాత.. జూన్ 25 లోపు ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అందజేయనుందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

# ఓటర్ల ప్రక్షాళన వేళ మైనార్టీలు జాగ్రత్తగా ఉండాలి: మంత్రి అజారుద్దీన్

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక ప్రక్షాళన వేళ మైనారిటీలు, అర్హులైన ఓటర్లు జాగ్రత్తగా ఉండాలని మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..




గతంలో బీహార్, బెంగాల్‌లలో మైనారిటీ ఓట్లు గల్లంతయ్యాయని అన్నారు. ఇక్కడ అలాంటిది జరగకుండా చూస్తున్నామన్నాని చెప్పారు. సీఎం నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే ఈనెల 25 నుండి రాష్ట్రంలో సర్ ప్రక్రియ జరగనుంది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 25న ప్రక్రియ ప్రారంభించి అక్టోబర్ 1 నాటికి తుది ఓటర్ల జాబితా ముగుస్తుంది. ఇందులో భాగంగా ఈనెల 24 నుండి జూలై 25 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి కనీసం మూడు సార్లు స్వయంగా వచ్చి ఓటర్ వివరాల ఫారాలను పంపిణీ చేస్తారు. వాటి ద్వారా పూర్తి వివరాలను సేకరిస్తారు. ఆన్ లైన్ ద్వారా కూడా వోటర్స్ వెబ్ సైట్ లో ఈ ఫారాన్ని సమర్పించవచ్చు.

# తలకాయ లేని సినిమా యాక్టర్.. దేశద్రోహం కేసు పెట్టండి?

## కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, జూన్ 18ప్రభాత సూర్యుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను తలకాయ లేని సినిమా యాక్టర్ అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంబోధించారు. జూన్ 2న తెలంగాణలో సభ పేరుతో ప్రాంతీయ విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నించారని, ఆ సమయంలో తెలంగాణ వాదులను ఉగ్రవాదులు, వేర్పాటు వాదులతో పవన్ కల్యాణ్ పోల్చారని ఆమె మండిపడ్డారు. తెలంగాణ వాళ్లను ఇంతలా మాటలన్నా పవన్ కల్యాణ్‌పై దేశం ద్రోహం కేసు ఎందుకు పెట్టరని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు. చిన్న విషయాలకే సాధారణ ప్రజలపై, సింగరేణి కార్మికులపై కేసులు పెట్టే పోలీసులు.. సినిమా వాళు,, ఆంధ్ర వాళ్లపై ఎందుకు కేసులు పెట్టడంలేదన్నారు. ఆంధ్రా వాళ్లకు ఒక న్యాయం, తెలంగాణ వాళ్లకు మరో న్యాయం అమలు చేస్తున్నారా



అని కవిత నిలదీశారు.

**కాంగ్రెస్ ఎందుకు చలించలేదు**

జూన్ 2న తెలంగాణ ప్రజలందరూ సంబురాలు చేసుకుంటుంటే పక్కరాష్ట్రమోడు వచ్చి అన్నేసి మాటలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చలించలేదని కవిత ప్రశ్నించారు.

# విద్యార్థిని విద్యార్థులకు పునాది గట్టిగా ఉండే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలి..





భద్రాచలం 18 జూన్ ప్రభాత సూర్యుడు.గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం కోసం కనీస సామర్థ్యాలను విద్యార్థుల్లో మెరుగు పరిచి, పిల్లల బేస్ లెవెల్ పునాది గట్టిగా ఉండాలంటే నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉద్దీపకం వర్క్ బుక్ రూపొందించి అమలు చేయడం వలన విద్యార్థుల విద్యా నైపుణ్యాలు పెరిగి చాలావరకు సత్ఫలితాలు సాధించామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ ప్రాంగణంలోని పి ఎం ఆర్ సి భవనము లోని సమావేశ మందిరంలో ఎస్జిటి ఉపాధ్యాయులు ఏ హెచ్ ఎస్, ఏపీఎస్ ,జిపిఎస్ పాఠశాలలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి మరింత మెరుగు పరచడానికి ఉద్దీపకం వర్క్ బుక్ తయారు చేయడానికి ఉపాధ్యాయులు రూపొందిస్తున్న ప్రణాళికల పలు అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినందున విద్యార్థులకు కనీస సామర్థ్యాలు అర్థమయ్యే రీతిలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే సలహాలు సూచనలు తీసుకొని ఈ ఉద్దీపకం వర్క్ బుక్స్ రూపొందించడం వలన మూడు, నాలుగు, ఐదవ తరగతి పిల్లలకు గుణకాహారాలు, బాగాహారాలు, పిల్లల యొక్క విద్య పరంగా నైపుణ్యాలు కొంతవరకు పిల్లలు అర్థం చేసుకొని సొంతంగా చదవడం రాయడం వాటి సారాంశాలు విద్యార్థినీ విద్యార్థులు చాలావరకు అర్థం చేసుకోవడం వలన వారి యొక్క బేస్ లెవెల్ విద్యాభ్యాసం మెరుగుపడిందని, ఈ సంవత్సరం జిపిఎస్ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులకే కాకుండా ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు కూడా ప్రత్యేకంగా ఉద్దీపకం వర్క్ బుక్ రూపొందిస్తున్నామని, అందులో 01,02 తరగతులకు తెలుగు ఇంగ్లీష్ గణితం కలిపి రూపొందిస్తున్నామని, అలాగే గత సంవత్సరం మూడో తరగతికి మాత్రమే గణితం లోని అంశాలు అర్థం చేసుకునేలా రూపొందించామని కానీ ఈ సంవత్సరం గణితంతో పాటు ఇంగ్లీష్ వర్క్ బుక్ కూడా ప్రత్యేకంగా రూపొందిస్తున్నామని, అదేవిధంగా నాలుగు, ఐదు తరగతులకు గణితంతో పాటు ఇంగ్లీష్ వర్క్ బుక్ రూపొందించి, విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను పరీక్షించడానికి కొత్తగా కొన్ని పదాలు చేర్చడం జరిగిందని అన్నారు. అదేవిధంగా 7,8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇప్పటినుండే కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన అంశాలు తెలుసుకునేలా బుక్ రూపొందించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గిరిజన సంక్షేమశాఖలో పనిచేయుచున్న ఎస్జిటి టీచర్ల ద్వారానే 60 రోజులపాటు నిశితంగా పరిశీలించి వర్క్ బుక్ రూపొందిస్తున్నామని అన్నారు. దీనిలోని అంశాలు చాలా సులభంగా విద్యార్థులు అవగాహన చేసుకునే విధంగా ప్రత్యేకంగా తయారు చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శ్రీమతి చందన, ఏ సి ఎం ఓ రమేష్ ఏపీఎస్, జిపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క ఆగ్రోస్ ప్రారంభోత్సవ రిబ్బన్ కట్ చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు..






భద్రాచలం జూన్ 18 ప్రభాత సూర్యుడుదుమ్ముగూడెం మండలం, చిన్న ఆర్లగూడెం గ్రామంలో సమ్మక్క సారక్క ఆగ్రోస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మండలంలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడం కోరకు సమ్మక్క సారక్క ఆగ్రోస్‌ను ప్రోపరేటర్ కొర్స అభిమన్యుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ఇసుక పర్మిషన్ తోనే ఇసుకను తరలించాలి..

### అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు...

భద్రాచలం 18 జూన్ ప్రభాత సూర్యుడుఅధికారికంగా సొసైటీ సభ్యులు నడుపుకునే ఇసుక ర్యాంపు నుండే ఇసుక సరఫరా కావాలే తప్ప మైనింగ్ అధికారులు మరియు సొసైటీ సభ్యులు అనుమతి లేకుండా గోదావరి ఇసుకను తరలించడం గాని, ఇష్టానుసారంగా ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసుకొని ఇసుక నిలువలు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం ఉదయం సారపాక లోని తాళ్ల గొమ్మురు గోదావరి పరిసరాలలోని ఇసుక నిల్వలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ అధికారులకు పలు సూచనలు ఇస్తూ సోంపల్లి అధికారిక ఇసుక ర్యాంపుల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అలాగే అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలించి నిలువ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చినందున ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. సొసైటీ సభ్యులు అధికారికంగా నిర్వహించే ఇసుక ర్యాంపులు నుండే ఇసుక సరఫరా కావాలని, అక్రమంగా ఇసుక తరలించకుండా గోదావరి ఇసుక ఉన్న ప్రదేశాలలో కంచెలు కానీ, కందకాలు కానీ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ సిబ్బంది పోలీస్ అధికారులు తప్పనిసరిగా గోదావరి పరిసరాలలోని కరకట్ట ప్రదేశాలలో 24 గంటలు ఇసుక అక్రమంగా తరలించకుండా నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా సభ్యుల అనుమతి లేకుండా అనధికారికంగా ఇసుకను తరలించే వారి వాహనాలను సీజ్ చేసి ఇసుక సరఫరా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకోవాలని అన్నారు.

## ఏసీబీ ట్రాప్ లో బొల్లారం విద్యుత్ ఏఈ రామకృష్ణారెడ్డి

జూన్ (18)ప్రభాత సూర్యుడుజిన్నారం మండలం ఐడిఏ బొల్లారం డివిజన్ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణారెడ్డి ఏసీబీ అధికారులకు చిక్కారు. ఓ వ్యక్తి నుండి 25 వేల లంచం తీసుకుంటూ గురువారం నాడు ఏసీబీ అధికారులు రెడ్ అండ్ గా పట్టుకున్నారు. సమాచారం ప్రకారం ఐడిఏ బొల్లారం పి పి ఆర్ ఆస్పత్రి సమీపంలో ఒక కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది! దీంతో విద్యుత్ కాంట్రాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారు ఈ ఘటనకు సంబంధించి పోలీస్ కేసు కాకుండా చూసేందుకు సంబంధిత వ్యక్తిత్వం 25000 రామకృష్ణారెడ్డి లంచం డిమాండ్ చేస్తున్నట్లు దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వారి సూచన మేరకు గురువారం మధ్యాహ్నము ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారులు బొల్లారం విద్యుత్ సబ్ స్టేషన్ లో తనిఖీలు చేపట్టారు ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

## లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి.... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పనిసరి

### వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు



ఖమ్మం, జూన్- 18ప్రభాత సూర్యుడు.లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్ హాల్లో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు.పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ లేఔట్ అనుమతులకు వచ్చిన 17 దరఖాస్తులను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ఎస్.డి.సి. సదానందం, ఇర్రిగేషన్ సిఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, సుడా సిపిఓ రాజ్ కుమార్, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఊరు ఊరు ప్రచారం లో ఆదివాసీ యువ నాయకులు.



చర్ల జూన్ 18ప్రభాత సూర్యుడు.చర్ల మండలం లో సుడిగాలి పర్యటన సందర్భంగా పూనెం. వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఊరు, ప్రతి గూడెం తరలి రావాలని అలాగే మన చట్టాలపై అవగాహనా, వలనే ఏజెన్సీ ప్రాంతంలో హక్కులను కాపాడుకోవచ్చు అని ప్రతి గ్రామ యువతతో అలాగే సర్పంచ్ లకు వివరిస్తూ ప్రతి గూడెం నుంచి ప్రతి ఇంటి నుంచి ఒక ఉద్యమకారుడు తయారు కావాలని,జూన్ 21 న జరిగే ఆదివాసీ హక్కులు చట్టాల అవగాహనా సమావేశం జయప్రదం చేయాలనీ, ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.అలాగే ఆదివాసీ మహిళలను అక్రమంగా అరెస్ట్ చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఏజెన్సీ లో ఆదివాసులకు అనేక చట్టలు ఉన్నపటికీ కూడ ప్రభుత్వం ఆదివాసులపై సవితి ప్రేమ చూపిస్తున్నాయిఅని మండిపడ్డారు.ఈ కార్యక్రమం లో ఆర్. కొత్తగూడెం సర్పంచ్. తుర్రం. రవి కలివేరు సర్పంచ్ తెల్లం. లక్షణ్.భోధనెల్లి సర్పంచ్ సింగయ్య కుర్నాపల్లి. సర్పంచ్ శ్యామల. తిరుపతి పేదిపల్లి సర్పంచు కణితి. రామకృష్ణ.శ్యామల. తరుణ్ పూనెం. రవికిరణ్.ఇర్ప. అరుణ్. ఇర్ప. సాయి. కోరం. వేణు. తాటి. శ్రీను. ఇర్ప. అరుణ్. మడప. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులు..

### ప్రొఫెసర్ ఆచార్య జాన్ విల్టన్..



భద్రాచలం 18 జూన్ ప్రభాత సూర్యుడువిద్యార్థినీ విద్యార్థులు తమ చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగతం చేసుకొని జీవితంలో వినియోగించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆచార్య జాన్ మిల్టన్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుబంధ మెంటల్ షిప్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం ఐదవ సెమిస్టర్ లో భాగంగా తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్నల్ షిప్ కార్యక్రమంలో మాస్టర్ ట్రేని శ్రద్ధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ లెర్నింగ్, పరిజ్ఞాన వినియోగంపై విద్యార్థినీ విద్యార్థులకు 18 ,19 తేదీలలో రెండు రోజులు పాటు శిక్షణ అందిస్తారని, ఈ శిక్షణ తరగతులకు డాక్టర్ బి వి రావు, డాక్టర్ శ్రీలత, రమేష్ లు నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్నట్లు ఆయన అన్నారుఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ హవిలా , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి.

### అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్.



సింగరేణి జూన్ 18ప్రభాత సూర్యుడు .సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీలో ఎంపీపీ ఎస్ బి కే తండ గ్రామంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం, డైరీ ఆవిష్కరణ, పిల్లలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ప్రవీణ్ హాజరై వారి చేతుల మీదికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ,

స్నాక్స్ అన్ని రకాల సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందించడం జరుగుతుందని ప్రైవేట్ స్కూళ్లలో కన్నా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్, కార్యదర్శి కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయురాలు వనజ, ఉపాధ్యాయులు శోభ రాణి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దొంతికుంట పనుల్లో నిబంధనలు బేఖాతరు, కోర్టు ఆదేశాల ఉల్లంఘన

## గ్రావెల్‌కు బదులు చెరువు మట్టితోనే కట్ట నిర్మాణం, నాణ్యతపై ప్రజల ప్రశ్నలు

## పొలాలు ఆక్రమిస్తున్నారంటూ రైతుల గగ్గోలు, మరోసారి కోర్టుకు వెళ్లే యోచన!










అశ్వారావుపేట జూన్ 19( ప్రభాత సూర్యుడు )ప్రజలకు ఆహ్లాదాన్ని పంచాలనే నెపంతో చేపడుతున్న 'దొంతికుంట సుందరీకరణ' పనులు ఇప్పుడు స్థానిక రైతుల పాలిట శాపంగా మారాయి. రూ. 5 కోట్ల భారీ బడ్జెట్‌తో రింగు బండ, వాకింగ్ ట్రాక్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలు, ఆక్రమణలు చూసి రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. గతంలోనూ రూ. 2 కోట్ల ప్రజాధనం వృధా అయిందనే ఆరోపణలు ఉండగా, తాజాగా చేపట్టిన పనులు కూడా ఆదిలోనే హంసపాదులా మారడంపై అశ్వారావుపేట ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.కోర్టుకు చెప్పింది ఒకటి.. క్షేత్రస్థాయిలో చేసేది ఒకటి!దొంతికుంట బఫర్ జోన్‌లో ఉన్న తమ భూముల పరిస్థితి ఏమిటని గతంలో హక్కుదారులు కోర్టును ఆశ్రయించారు. ఆ సమయంలో ఇరిగేషన్ అధికారులు స్పందిస్తూ.. ప్రైవేటు వ్యక్తుల భూముల జోలికి వెళ్లబోం కేవలం దొంతికుంట లోపల మాత్రమే అభివృద్ధి పనులు చేస్తాం అని కోర్టుకు ప్రమాణ పత్రం సమర్పించి అనుమతులు తెచ్చుకున్నారు. కానీ, ప్రస్తుతం పనులు జరుగుతున్న తీరు చూస్తే అధికారులు కోర్టుకు ఇచ్చిన మాటను తుంగలో తొక్కినట్లు స్పష్టమవుతోంది. కనీసం ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా, ప్రైవేటు వ్యక్తుల పొలాల్లోకి ఏకంగా నాలుగు మీటర్ల మేర మట్టి గుట్టలు పోస్తూ పెద్ద కట్టను నిర్మిస్తున్నారు. దీంతో తమ సాగు భూములు కోల్పోతున్నామని రైతులు బజారున పడి ఆందోళన చెందుతున్నారుఆయకట్టు కాలువల పూడ్చివేత ఒకవైపు వర్షాకాలం ప్రారంభమవుతుండటంతో రైతులు సాగు పనుల్లో నిమగ్నమవ్వాల్సి ఉంది. కానీ సుందరీకరణ పనుల పుణ్యమా అని ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించే కీలకమైన కాలువలను పూడ్చివేశారు. బిల్లుల కోసం ఆరాటపడుతూ తమ పొలాలను, సాగునీటి వ్యవస్థను నాశనం చేస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.గ్రావెల్ ఎటు పోయింది చెరువు మట్టితోనే కట్టలాప్రభుత్వ నిబంధనలు, ఆర్డర్ కాపీ ప్రకారం కట్ట బలంగా ఉండటం కోసం నాణ్యమైన గ్రావెల్ మొరము పోసి నిర్మించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ కాంట్రాక్టర్లు, అధికారులు చేతులు కలిపి నిబంధనలను గాలికి వదిలేశారు. దొంతికుంటకు ఆనుకుని ఉన్న ఈదుల చెరువు నుండి నాసిరకం మట్టిని తెచ్చి ఇక్కడ కట్టను లేపుతున్నారు. కేవలం నిధులు నొక్కేయడానికే ఈ నాసిరకం పనులు చేస్తున్నారని, రేపు వర్షాలు పడితే ఈ మట్టి కట్ట నిలబడుతుందా అని స్థానికులు నిలదీస్తున్నారు. హక్కులు కాపాడాలంటూ ప్రభుత్వానికి డిమాండ్‌అభివృద్ధి జరగాల్సిందే కానీ అది రైతుల పొట్టగొట్టి, వారి హక్కులను కాలరాస్తూ చేయడం ఎంతవరకు సబబని అశ్వారావుపేట రైతాంగం ప్రశ్నిస్తోంది. తక్షణమే ఇరిగేషన్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని, రూ. 5 కోట్ల నిధులతో జరుగుతున్న పనుల్లోని అవకతవకలపై విచారణ చేపట్టాలని, రైతుల పొలాల్లో పోసిన మట్టి కుప్పలను తొలగించి, పూడ్చివేసిన సాగునీటి కాలువలను పునరుద్ధరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే, తమ హక్కుల రక్షణ కోసం మరోసారి న్యాయస్థానాన్ని ఆశ్రయించి పనులను అడ్డుకుంటామని, అవసరమైతే ఆందోళన బాట పడతామని రైతులు హెచ్చరిస్తున్నారు. దొంతికుంట సుందరీకరణతో పాటు రైతులు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా, వారి హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రజలు కోరుతున్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..
# నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణపై సీపీ రమేశ్ సమీక్ష

## మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం --
## దర్యాప్తు వేగవంతం చేసి నిందితులను చట్టం ముందు నిలబెట్టాలని అధికారులకు ఆదేశం






సైబరాబాద్ కమిషనరేట్ జూన్ 18 ప్రభాత సూర్యుడు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారం, కోర్టు వ్యవహారాల పురోగతి ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేశ్, ఐపీఎస్., అధ్యక్షతన సీపీ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీలు, క్రైమ్ విభాగాల అధికారులు హాజరయ్యారు.సమావేశంలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, కోర్టు కేసులు, పీటీ కేసులు, ఈఓడబ్ల్యూ, యూఐ, కిడ్నాప్, సైబర్ క్రైమ్, పోక్సో, అత్యాచారం, హత్య కేసులు, అలాగే ఇప్పటివరకు ఛేదించని గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని సీపీ సమీక్షించారు. తీవ్రమైన నేరాల దర్యాప్తులో వేగం పెంచి, నిందితులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు.మహిళల భద్రత, చిన్నారుల రక్షణకు సంబంధించిన కేసులను అత్యంత ప్రాధాన్యంతో విచారించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జీరో ఎఫ్ఐఆర్ కేసుల నమోదు, ఇతర పోలీస్ స్టేషన్ల నుంచి బదిలీ అయిన కేసుల పురోగతిని కూడా సమీక్షించి, ప్రజలకు సత్వర సేవలు అందేలా చూడాలని పేర్కొన్నారు.డయల్–100 కాల్స్‌కు స్పందన, ఫుట్ పెట్రోలింగ్, క్షేత్రస్థాయి పోలీసింగ్, సీడీవోల విధుల నిర్వహణ, నేర నియంత్రణలో కన్విక్షన్ రేటు పెంపుపై ప్రత్యేకంగా చర్చించారు. దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి, కోర్టుల్లో శిక్షల శాతం పెరిగేలా పటిష్టమైన సాక్ష్యాధారాలు సమర్పించాలని అధికారులకు సూచించారు.సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేషన్, ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానం అమలు, సైబర్ నేరాల దర్యాప్తు, ఆర్థిక నేరాల విచారణ, డిజిటల్ రికార్డుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసుకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.డ్రగ్స్ నిర్మూలన చర్యలు, లేబర్ క్యాంపుల పరిస్థితులు, పెండింగ్ నాన్–బెయిలబుల్ వారెంట్ల అమలు, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు. ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా ఐటీ కారిడార్, ప్రధాన జంక్షన్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు.
ఈ సందర్భంగా సీపీ
డా. ఎం. రమేశ్ మాట్లాడుతూ, "ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ పెండింగ్ కేసుల పరిష్కారం, మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి" అని సూచించారు.సమావేశంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వైవీఎస్ సుధీంద్ర, డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, ఎస్‌వోటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు ఏడీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు, డ్రైనేజీలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.

సింగరేణి జూన్ 18 ప్రభాత సూర్యుడు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శుక్రవారం సింగరేణి మండలం లో పర్యటించారు.



ఈ పర్యటనలో భాగంగా సీతారాంపురం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల జగన్నాథం కుమారుడు ఉపేంద్ర ,సౌజన్య ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల పరిధిలోని మాదారం గ్రామంలో 30 లక్షల తో నిర్మించిన సీసీ రోడ్, డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్నారు. అనంతరం అధికారులతో మీటింగ్ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రతి సంక్షేమ పథకాలు అర్హులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖ అధికారులు రాబోయే వర్షాకాలం సీజన్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు అందుబాటులో ఉండి చొరవ చూపాలని కోరారు. సింగరేణి మండలానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలుగా నిలవడం జరిగిందని అన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇల్లు అర్హులకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలతో ప్రజల అవస్థలు..
# పట్టించుకోవాలని స్థానికుల విజ్ఞప్తి

ప్రభాత సూర్యుడునల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో మౌలిక వసతుల కొరత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, రోడ్లు పూర్తిగా దెబ్బతినడం, తాగునీటి సరఫరా అంతరాయాలతో వార్డు ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వార్డులోని అనేక కాలనీల్లో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి చేరి దుర్వాసన వెదజల్లుతోంది. ఎక్కడ చూసినా చెత్త, నిల్వ నీరు కనిపిస్తుండటంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం నెలకొంది. చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

ఇక రహదారుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ప్రధాన రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాలకు కారణమవుతోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ప్రజలు నిత్యం ఈ సమస్యలతో సతమతమవుతున్నారు.

తాగునీటి సమస్య కూడా వార్డు ప్రజలను వేధిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో తాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో మహిళలు బిందెలతో నీటి కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీటి సరఫరాలో అనిశ్చితి కారణంగా ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు.

ఈ సమస్యలపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన నాయకులు ప్రస్తుతం ప్రజల సమస్యలను విస్మరించారని వారు అంటున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు రోడ్ల మరమ్మతులు చేపట్టి, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

"సమస్యలు చెప్పుకుంటూ ఎన్నాళ్లు తిరగాలి..? ప్రజల ఇబ్బందులను అధికారులు గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి" అని 22వ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# వయసు 94.. ఉత్సాహం మాత్రం యంగ్..



సింగీతం డ్రీమ్ ప్రాజెక్ట్ రీస్టార్ట్? సినిమాపై ప్యాషన్ ఉంటే వయసు అనేది కేవలం ఒక నంబర్ మాత్రమే అని నిరూపించారు లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు గారు. సినిమాపై ప్యాషన్ ఉంటే వయసు అనేది కేవలం ఒక నంబర్ మాత్రమే అని నిరూపించారు లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు గారు. 94 ఏళ్ల వయసులో కూడా ఆయన మెగాఫోన్ పట్టి సరికొత్త వండర్స్ క్రియేట్ చేస్తున్నారు. ఆయన 40 ఏళ్ల కల అయిన 'సింగ్ గీతం' అనే డైలాగులు లేని వినూత్న మ్యూజికల్ ఫాంటసీ సినిమాను ఎట్టకేలకు వెండితెరపైకి తెచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ వయసులో కూడా ఆయన మరో డ్రీమ్ ప్రాజెక్ట్‌ను రీస్టార్ట్ చేయడానికి రెడీ అవుతున్నారు. ఆ వివరాలు చూద్దాం.నాగ్ అశ్విన్ తోడుగా అద్భుత ప్రయోగం: సింగీతం గారి మైండ్ బ్లోయింగ్ ఆలోచనలకు 'కల్కి 2898 ఏడీ' డైరెక్టర్ నాగ్ అశ్విన్ తోడయ్యారు. సింగీతం శ్రీనివాసరావు గారి డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'సింగ్ గీతం' సినిమాను నిర్మించి, థియేటర్లలోకి తీసుకురావడంలో నాగ్ అశ్విన్ కీలక పాత్ర పోషించారు. ఇక మాటలు లేకుండా కేవలం పాటల రూపంలోనే క్యారెక్టర్లు మాట్లాడుకునే ఈ విభిన్నమైన సినిమా, బాక్సాఫీస్ వద్ద విమర్శకుల నుంచి భారీ ప్రశంసలు అందుకుంది. 40 ఏళ్ల నాటి 'బెంగళూరు నాగరత్నమ్మ' కల: 'సింగ్ గీతం' సక్సెస్ ఇచ్చిన జోష్‌తో సింగీతం గారు ఇప్పుడు తన తదుపరి డ్రీమ్ ప్రాజెక్ట్‌పై ఫోకస్ పెట్టారు. ఒక సాధారణ భోగినిగా (భోగం పడతిగా) తన జీవితాన్ని మొదలుపెట్టి, ఆ కాలపు సామాజిక ఆంక్షలను ఎదిరించి కర్ణాటక సంగీతంలో లెజెండ్‌గా మారిన 'బెంగళూరు నాగరత్నమ్మ' జీవిత చరిత్ర ఆధారంగా ఆయన ఒక బయోపిక్ తీయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నారు. ఇక దీనికి సంబంధించిన స్క్రిప్ట్ కూడా ఇప్పటికే సిద్ధంగా ఉంది అని టాక్ సమంత, అనుష్కల నుంచి నాగ్ అశ్విన్ చేతుల్లోకి: ఈ బయోపిక్ కథను సింగీతం గారు గతంలోనే టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ అయిన సమంత రుత్ ప్రభు, అనుష్క శెట్టిలకు కూడా వినిపించారు. ఇక కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ కాంబినేషన్లు కుదరలేదు. దాంతో, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను కూడా ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సింగీతం గారు మరోసారి నాగ్ అశ్విన్‌ను సంప్రదించారు. ఇక 94 ఏళ్ల వయసులో కూడా ఆయన మరోసారి 'యాక్షన్' చెప్పడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఆదిత్య 369, భైరవద్వీపం, పుష్పక విమానం వంటి ఎన్నో ప్రయోగాలకు కేరాఫ్ అడ్రస్ అయిన సింగీతం శ్రీనివాసరావు గారు.. ఈ వయసులో కూడా కొత్త కథల కోసం తపన పడటం నిజంగా గ్రేట్. ఇక నాగ్ అశ్విన్ సపోర్ట్‌తో 'బెంగళూరు నాగరత్నమ్మ' బయోపిక్ గనుక పట్టాలెక్కితే, అది తెలుగు సినిమా చరిత్రలోనే మరొక అపురూపమైన చిత్రంగా నిలిచిపోవడం ఖాయం. ఈ లెజెండరీ డైరెక్టర్ ఉత్సాహం నేటి తరం దర్శకులకు ఒక పెద్ద ఇన్‌స్పిరేషన్.

# డిజిటల్ విప్లవంలో సరికొత్త స్టార్‌డమ్!




ఈ సరికొత్త డిజిటల్ సంస్కృతి యువతకు సరికొత్త ఉపాధి మార్గాలను చూపించడమే కాకుండా ఊహించని రీతిలో ఆదాయాన్ని ఆర్జించే వేదికగా మారుతోంది. డిజిటల్ యుగంలో సెలబ్రిటీ అనే పదానికి సరికొత్త అర్థం లభిస్తోంది. ఒకప్పుడు కేవలం సినిమా నటులు, క్రీడాకారులు మాత్రమే ప్రజాదరణ పొందితే.. నేడు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు సరికొత్త తారలను సృష్టిస్తున్నాయి. తమ ప్రత్యేకమైన శైలి, వ్యక్తిత్వంతో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లను సంపాదించుకునే ఇన్‌ఫ్లుయెన్సర్లు నేడు గ్లోబల్ బ్రాండ్‌లుగా ఎదుగుతున్నారు. ఈ సరికొత్త డిజిటల్ సంస్కృతి యువతకు సరికొత్త ఉపాధి మార్గాలను చూపించడమే కాకుండా ఊహించని రీతిలో ఆదాయాన్ని ఆర్జించే వేదికగా మారుతోంది. ఈ కోవకు చెందినవారే సోషల్ మీడియాలో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ ఇన్‌ఫ్లుయెన్సర్ ఓరి (ఓర్హాన్ అవత్రామణి). బాలీవుడ్ ప్రముఖులతో పాటు దేశంలోని అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తల కుటుంబాలతో సన్నిహితంగా ఉండే ఓరి అసలు ఏం చేస్తుంటారనే ప్రశ్న చాలా కాలంగా అందరిలోనూ ఉంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన తన సంపాదన మార్గాల గురించి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. తన వ్యక్తిగత బ్రాండ్‌ను ఒక లాభదాయకమైన వ్యాపారంగా ఎలా మార్చుకున్నారో? ఆయన వివరించిన తీరు నెటిజన్లను ఆశ్చర్యపరిచింది. డిజిటల్ కంటెంట్ క్రియేషన్ రంగంలో బ్రాండ్ భాగస్వామ్యాల ద్వారా వచ్చే ఆదాయం ఎంత భారీగా ఉంటుందో ఓరి వెల్లడించిన వివరాలు స్పష్టం చేస్తున్నాయి. సోషల్ మీడియాలో కేవలం ఒకే ఒక్క చిన్న వీడియో లేదా రీల్ పోస్ట్ చేయడం ద్వారా ఆయన ఏకంగా 76 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ ఫాలోయింగ్ ఆధారంగా బ్రాండ్‌లు ఇచ్చే ప్రచారాలు ఈ స్థాయి ఆదాయాన్ని సమకూరుస్తున్నాయంటే మార్కెటింగ్ రంగంలో ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రాధాన్యత ఎంతగా పెరిగిందో? అర్థం చేసుకోవచ్చు. ఆన్‌లైన్ కంటెంట్‌కే పరిమితం కాకుండా వ్యక్తిగత హాజరు (సెలబ్రిటీ అప్పీయరెన్స్) ద్వారా కూడా భారీగా ఆర్జించే సరికొత్త వ్యాపార నమూనాను అందిపుచ్చుకుంటున్నారు. ప్రైవేట్ వేడుకలు, వివాహాలు, పుట్టినరోజు పార్టీలు , విందులకు హాజరయ్యేందుకు ఓరి సుమారు 15 లక్షల నుండి 25 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఒక బాల్య స్నేహితుడిలా ఆయా వేడుకలలో కలిసిపోతూ అతిథులతో ముచ్చటించడం వారితో సమయం గడపడం వంటి విలక్షణమైన అనుభవాన్ని డబ్బుతో కొనుగోలు చేసే ట్రెండ్‌కు ఇది అద్దం పడుతోంది. భారతదేశంలో ఇద్దరికే ప్రత్యేకమైన ఫోటో పోజ్ గుర్తింపు ఉందంటూ షారుఖ్ ఖాన్‌తో తనను తాను పోల్చుకున్న ఓరి కార్పొరేట్ రంగంలోనూ రిలయన్స్ వంటి పెద్ద సంస్థలో ప్రత్యేక ప్రాజెక్ట్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అక్కడా భారీగా ఆదాయం సమకూరుతుంది. అయినా ఆదాయాన్ని నిర్వహించే బాధ్యతను మాత్రం సాంప్రదాయ పద్ధతిలోనే తన తల్లిదండ్రులకు అప్పగించడం విశేషం. ఆధునిక సమాజంలో పాపులారిటీని..

# దీపావళికి కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సాలిడ్ ఫైట్.. రజినీతో ధనుష్ క్లాష్..?




కోలీవుడ్ లో ఈ ఏడాది దీపావళి పండుగకు ఒక భారీ బాక్సాఫీస్ క్లాష్ జరగబోతున్నట్లు తెలుస్తోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' షూటింగ్ దాదాపు చివరి దశకు చేరుకుంది. నెల్సన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ డిజిటల్ రైట్స్ డీల్ ప్రస్తుతం చర్చల దశలో ఉంది. ఈ చిత్రంలో బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్ పోషిస్తుండగా, ఆయనకు సంబంధించిన షూటింగ్ వచ్చే వారం జరగనుంది. మేకర్స్ ఈ సినిమాను దీపావళి కానుకగా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.

మరోవైపు, వర్సటైల్ యాక్టర్ ధనుష్ కూడా తన 55వ సినిమాను అదే దీపావళి రేసులో నిలపాలని భావిస్తున్నట్లు కోలీవుడ్ మీడియా సమాచారం. 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియాసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక

చిత్రంలో మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. సాయి పల్లవి, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు ఉన్నాయి.?ప్రస్తుతం ఈ రెండు సినిమాల టీమ్స్ షూటింగ్స్ పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నాయి.

# ఓటీటీలోకి వచ్చేసిన 'దృశ్యం 3'.. స్ట్రీమింగ్ ఎందులో అంటే..?



మోహన్‌లాల్ లీడ్ రోల్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' ఇప్పుడు డిజిటల్ స్క్రీన్స్‌పై సందడి చేస్తోంది. థియేటర్లలో ఘన విజయం సాధించిన ఈ చిత్రం, నేటి(జూన్ 18) నుంచే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ క్రేజీ అప్‌డేట్‌తో క్రైమ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.?

డైరెక్టర్ జీతూ జోసెఫ్ తెరకెక్కించిన ఈ మూడో భాగంలో కూడా జార్జ్‌కుట్టి తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఎలాంటి మైండ్ గేమ్స్ ఆడాడనేది ఆసక్తికరంగా చూపించారు. ఈ చిత్రం ఒరిజినల్ మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో కూడా డబ్బింగ్ వెర్షన్లలో అందుబాటులోకి రావడం విశేషం.?బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించిన

ఈ చిత్రం, థియేటర్ రన్ ముగిసిన వెంటనే ఓటీటీలోకి వచ్చేసింది. మీనా, అన్సిబా, ఈస్తర్ అనిల్, సిద్ధిఖ్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ మైండ్ బ్లోయింగ్ థ్రిల్లర్‌ను ఈ వీకెండ్ వాచ్‌లిస్ట్‌లో చేర్చుకుని, అమెజాన్ ప్రైమ్‌లో వీక్షించవచ్చు.

# నెమ్మదిగా దీపిక ప్లేస్‌ని కబ్జా చేస్తున్న ఆలియా!



కేవలం వెండితెరపైనే కాకుండా.. కార్పొరేట్ బ్రాండ్స్ పబ్లిసిటీ .. కమర్షియల్ ఎండార్స్‌మెంట్ల విషయంలోనూ దీపిక కంటే ఆలియాకే కార్పొరేట్ సంస్థలు మొదటి ప్రాధాన్యతనిస్తున్నాయని సమాచారం. బాలీవుడ్ గ్లామర్ ప్రపంచంలో ప్రస్తుతం ఒక ఆసక్తికరమైన సమీకరణం చర్చగా మారుతోంది. ఒకప్పుడు పరిశ్రమను ఏలిన దీపికా పదుకొణె స్థానాన్ని ఇప్పుడు నెమ్మదిగా ఆలియా భట్ కబ్జా చేస్తోందనే విశ్లేషణలు గట్టిగా వినిపిస్తున్నాయి. కేవలం వెండితెరపైనే కాకుండా.. కార్పొరేట్ బ్రాండ్స్ పబ్లిసిటీ .. కమర్షియల్ ఎండార్స్‌మెంట్ల విషయంలోనూ దీపిక కంటే ఆలియాకే కార్పొరేట్ సంస్థలు మొదటి ప్రాధాన్యతనిస్తున్నాయని సమాచారం. పెళ్లి చేసుకుని, ఒక బిడ్డకు తల్లి అయిన తర్వాత కూడా ఆలియా వరుస క్రేజీ ప్రాజెక్టులతో బాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా తన హవాను కొనసాగిస్తోంది. ఈ చర్చలకు ప్రధాన కారణం భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మైథాలజీ ఫ్రాంచైజీ -కల్కి 2898ఏడీ- సీక్వెల్ (కల్కి 2) లోకి ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వడమే. మొదటి భాగంలో -సుమతి- పాత్రతో కథకు మూలస్తంభంగా నిలిచిన దీపికా పదుకొణె స్థానంలో సీక్వెల్‌లో ఆలియా కనిపించబోతోందనే గాసిప్పులు సోషల్ మీడియాలో జోరందుకున్నాయి. అయితే తాజాగా అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఆలియా నేరుగా దీపిక పాత్రను రీప్లేస్ చేయడం లేదు. కథను ఊహించని మలుపు తిప్పే ఒక సరికొత్త, అత్యంత ప్రాధాన్యత కలిగిన పాత్రలో ఆలియా భట్ మెరవనుంది. ఆలియా భట్ ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ కోసం రంగంలోకి దిగి... హైదరాబాద్‌లో జరుగుతున్న -కల్కి 2- రెండవ షెడ్యూల్‌లో జాయిన్ అయినట్లు కథనాలొస్తున్నాయి. ఈ భామ ఇప్పటికే దాదాపు ఐదు రోజుల పాటు కీలక సన్నివేశాల చిత్రీకరణలో పాల్గొన్నట్లు ఇండస్ట్రీ టాక్. అయితే ఈ సీక్వెల్‌లో ఆలియా పాత్ర పరిధి ఎంత అనే విషయాన్ని మేకర్స్ అత్యంత రహస్యంగా ఉంచారు. మరోవైపు మొదటి భాగంలో గర్భవతిగా కథను నడిపించిన దీపికా పదుకొణె ఎగ్జిట్‌పై కథనాలు వెలువడగా..ఆ స్థానంలో సాయి పల్లవి పేరు పరిశీలనలోకి రావడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం -కల్కి 2- మాత్రమే కాకుండా... బాలీవుడ్‌లోని మరో క్రేజీ ప్రాజెక్టులోనూ దీపికా పదుకొణె స్థానంలో ఆలియా భట్‌ను రీప్లేస్ చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ గురించి అధికారికంగా వివరాలు వెలువడాల్సి ఉంది. టాలీవుడ్ - బాలీవుడ్ కలయికలో వస్తున్న రెండు భారీ పాన్-ఇండియా సినిమాలను కోల్పోవడం దీపిక కెరీర్‌కు పెద్ద మైనస్‌గా మారింది. వరుసగా ప్రాజెక్టులు చేజారుతుండటంతో దీపికా మార్కెట్ గ్రాఫ్ కాస్త తగ్గుముఖం పట్టిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. దీనికి భిన్నంగా ఆలియా భట్ అటు యష్ రాజ్ ఫిల్మ్స్ భారీ యాక్షన్ థ్రిల్లర్ -ఆల్ఫా-లో నటిస్తూ పాన్-ఇండియా నాయకిగా నిరూపించుకునే ప్రయత్నంలో ఉంది. ఇదే సమయంలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న క్రేజీ మూవీ -కల్కి 2898 ఏడి- సీక్వెల్ లో అవకాశం తన ఇమేజ్ ను మరింత పెంచుతోంది. ఈ చిత్రాన్ని 2027 చివరి నాటికి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తుండగా... ఈ గ్యాప్‌లోనే ఆలియా తన మార్కెట్‌ను మరింత విస్తరించుకోవడం ఆసక్తిని కలిగిస్తోంది.

# గ్లోబల్ లెవెల్‌లో రౌడీ స్టార్.. హాలీవుడ్ కనెక్షన్‌తో క్రేజ్ డబుల్!



టాలీవుడ్‌లో ఇప్పుడు ప్యాన్-ఇండియా ట్రెండ్ దాటి ప్యాన్-వరల్డ్ హవా నడుస్తోంది. మన భారీ బడ్జెట్ సినిమాల్లో హాలీవుడ్ స్టార్స్ మెరవడం ఇప్పుడు కామన్ అయిపోయింది. టాలీవుడ్‌లో ఇప్పుడు ప్యాన్-ఇండియా ట్రెండ్ దాటి ప్యాన్-వరల్డ్ హవా నడుస్తోంది. మన భారీ బడ్జెట్ సినిమాల్లో హాలీవుడ్ స్టార్స్ మెరవడం ఇప్పుడు కామన్ అయిపోయింది. ఇప్పటికే ఊపిరి, ఆర్‌ఆర్‌ఆర్ లాంటి సినిమాలలో ఇంటర్నేషనల్ నటులు తెలుగు స్క్రీన్‌పై సందడి చేశారు. తాజాగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ పీరియాడికల్ యాక్షన్ మూవీ 'రణబాలి' లోకి ఒక లెజెండరీ హాలీవుడ్ విలన్ ఎంట్రీ ఇవ్వడంతో రౌడీ స్టార్ క్రేజ్ గ్లోబల్ లెవెల్‌కు చేరుకుంది. ఆ వివరాలు చూద్దాం.. 'రణబాలి'లో ది మమ్మీ విలన్ హల్‌చల్: వరల్డ్ ఫేమస్ హాలీవుడ్ మూవీ 'ది మమ్మీ' లో విలన్‌గా మెప్పించిన ఆర్నాల్డ్ వోస్లూ ఇప్పుడు విజయ్ దేవరకొండ సినిమాలో నటిస్తున్నారు. 'రణబాలి' అనే ఈ భారీ పీరియాడికల్ యాక్షన్ డ్రామాలో ఆయన 'సర్ థియోడర్ హెక్టర్' అనే పవర్‌ఫుల్ విలన్ క్యారెక్టర్ చేస్తున్నారు. ఇక రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, హాలీవుడ్ విలన్ ఆర్నాల్డ్ వోస్లూల మధ్య వచ్చే సీన్స్ థియేటర్లలో నెక్స్ట్ లెవెల్ లో రచ్చ లేపడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. 'ఆర్‌ఆర్‌ఆర్'తో మొదలైన సంచలనం: మన టాలీవుడ్ సినిమాల్లోకి హాలీవుడ్ నటులను పవర్‌ఫుల్ గా తీసుకురావడంలో జక్కన్న రూటే వేరు. రాజమౌళి తెరకెక్కించిన గ్లోబల్ హిట్ 'ఆర్‌ఆర్‌ఆర్' లో బ్రిటీష్ క్రూరమైన దొరలుగా రే స్టీవెన్సన్, అలిసన్ డూడీలు అద్భుతంగా నటించారు. అలాగే ఎన్టీఆర్ సరసన జెన్నిఫర్ పాత్రలో ఒలివియా మోరిస్ మన తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది. ఈ సినిమా ఇచ్చిన బూస్ట్‌తోనే ఇప్పుడు మన మేకర్స్ హాలీవుడ్ వైపు చూస్తున్నారు. 'విశ్వంభర'లో చిరుతో థామస్ జేన్ పోటీ: మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ విజువల్ వండర్ 'విశ్వంభర' చిత్రంలో కూడా హాలీవుడ్ నటుడు థామస్ జేన్ నటిస్తున్నారు. ఇలాంటి భారీ చిత్రాలలో ఇంటర్నేషనల్ యాక్టర్స్ ఉ ండటం వల్ల సినిమా రేంజ్ ఒక్కసారిగా మారిపోతుంది.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555